# యువ గర్జనను విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ, బీఆర్ఎస్ నేత దరువు ఎల్లన్న
- వేములవాడ, ఎల్లారెడ్డిపేటలో యువగర్జన సభ ఏర్పాట్ల పరిశీలన

వేములవాడ, నవంబర్ 5: యువగర్జన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. పట్టణంలోని ఐబీపీ గ్యాస్ గోదాం వద్ద యువగర్జన సభ ఏర్పాట్లను ఆదివారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి సుమారు 15వేల మంది యువజన, విద్యార్థి విభాగం నాయకులతో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. యువజన నాయకులు ఈర్లపల్లి రాజు, విద్యార్థి నాయకులు వెంగళ శ్రీకాంత్‌గౌడ్ నేతృత్వంలో ఏర్పాట్లు విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. సోమవారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ సభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామ్‌చందర్, యాచమనేని శ్రీనివాసరావు, నాయకులు రామతీర్థపు రాజు, ఈర్లపల్లి రాజు, బాలరాజు, గూడూరి మధు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, పోతు అనిల్ ఉన్నారు.

**భారాసా అంటే 'భరోసా': దరువు ఎల్లన్న**

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 5: భారాసా అంటే ప్రజలకు భరోసా అనే విషయాన్ని గమనించాలని బీఆర్ఎస్ నాయకుడు, ఓయూ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు దరువు ఎల్లన్న సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో యువగర్జన సమ్మేళన సభాస్థలిని టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధిని ఓర్వలేకే బీఆర్ఎస్‌పై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మలిదశ ఉద్యమాన్ని రాష్ట్రం సిద్ధించేవరకు సజీవంగా ఉంచిన విద్యార్థి నాయకులపై పీసీసీ అధ్యక్షుడు మాట్లాడిన తీరు, అతని అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. విద్యార్థులు తలుచుకుంటే ఏమవుతుందనేది ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చెబుతామన్నారు. బీఆర్ఎస్ యూత్‌వింగ్ నాయకులు కొర్రి అనిల్, నాగరాజు మాట్లాడుతూ, ఆత్మీయ సమ్మేళన సభకు అన్నిమండలాల నుంచి యువకులు హాజరుకావాలని కోరారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, యూత్ వింగ్ నాయకులు ఎడ్ల లక్ష్మణ్, ములిగె ప్రమోద్, చందనం శివ, శ్రీకాంత్‌రెడ్డి, మాద ఉదయ్, మెంగని మనోహర్, తదితరులు ఉన్నారు.

# ఆశీర్వదించండి.. సేవకుడిగా ఉంటా


చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో పార్టీలో చేరిన వేములవాడ పట్టణానికి చెందిన యువకులు

- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలి
- బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరిన యువకులు, మహిళలు

వేములవాడ, నవంబర్ 5: రాయోయే ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే ఐదేండ్లు సేవకుడిగా ఉంటానని బీఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని భగవంతరావునగర్ 24, 26, 27 వార్డులకు చెందిన మహిళలు, యువకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాసంలో పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ మహిళలు, యువకులు తనకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద ఎత్తున తరలి రావడం ఆనందంగా ఉందన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. తనను కూడా ఆశీర్వదిస్తే ఇక్కడే ఉండి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. 200 మంది యువకులు, మహిళలు, అంజనీ నగర్ చెందిన యూత్ సభ్యులు 50 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్ నిమ్మ చెట్టి విజయ్, జడ్పీ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, నాయకులు రామతీర్థపు రాజు, మాదాడి గజానందరావు, చేపూరి రవీందర్, గూడూరి మధు, నరాల దేవేందర్, నామాల దేవేందర్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.


చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో పార్టీలో చేరి నినదిస్తున్న మహిళలు


ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడకు మద్దతు తెలుపుతున్న మహిళలు

# స్వపరిపాలనలో అగ్రగామి వల్లంపట్ల



వల్లంపట్ల గ్రామంలో రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన చెట్లు, పచ్చని మొక్కలతో పల్లె ప్రకృతివనం

- కాళేశ్వరం నీటితో సశ్యశ్యామలం
- హరితహారంతో ఆహ్లాదం
- కోనసీమను తలపిస్తున్న గ్రామం
- ఎమ్మెల్యే రసమయి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి

ఇల్లంతకుంట, అక్టోబర్ 31: తెలంగాణ ఏర్పాటు తర్వాతే గ్రామాల రూపు రేఖలు మారాయి. స్వపరిపాలనలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పల్లెలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో మండలంలోని వల్లంపట్ల గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. కాళేశ్వరం నీటి ద్వారా గ్రామం పూర్తి స్థాయి జలకళ సంతరించుకుంది. గతంలో రెండో పంటకు నీటి కొరతతో రైతులు ఇబ్బందిపడేవారు. తెలంగాణ సాధించుకున్నాక కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భూ గర్భ జలాలు పెరిగాయి. 24 గంటల కరెంటుతో పాటు పుష్కలంగా సాగు నీరు ఉండటంతో గ్రామం కోనసీమను తలపిస్తుంది. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మన ఊరు-మన బడి పథకంలో భాగంగా నూతన భవనాలను నిర్మించారు. బస్టాండ్ ప్రాంతంలో ప్రధానమైన డ్రైనేజీ సమస్యను పరిష్కరించి నూతన డ్రైనేజీని నిర్మించి శాశ్వత పరిష్కారం చూపారు. వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, రైతు వేదిక, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, అన్ని కుల సంఘాలకు భవనాల నిర్మాణం, పల్లె దవాఖానను కూడా ఏర్పాటు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హరిత హారం పథకంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటడంతో గ్రామానికి ఆకు పచ్చని హారం వేసినట్లు ఆహ్లాదాన్ని పంచుతుంది. ప్రతీ వారం ట్రాక్టర్ ద్వారా గ్రామంలో చెత్తను తొలిగించి పరిశుభ్రంగా ఉంచుతున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


గ్రామంలోని సీసీ రోడ్డు


పచ్చని మొక్కలతో వైకుంఠధామం

**గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధి**



గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ భారీగా నిధులు మంజూరు చేశారు. గ్రామస్తుల సహకారంతో అన్ని పనులను విజయవంతంగా పూర్తి చేశాం. ఎమ్మెల్యే సహకారంతో త్వరలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించనున్నాం. గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వడం ద్వారా గ్రామం పరిశుభ్రంగా ఉంది. గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు, గ్రామస్తులకు కృతజ్ఞతలు.

\- కేతిరెడ్డి అనసూయ, సర్పంచ్

**గ్రామంలో అద్దంలా సీసీ రోడ్లు**



గతంలో గ్రామంలో ఏ అభివృద్ధి పని జరగలేదు. రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే అయిన తరువాతనే అన్ని వాడలకు సీసీ రోడ్లు వేసి, కాలికి మట్టి అంటకుండ చేసిండ్రు. గ్రామంలో డ్రైనేజీని మంచిగా చేసి గ్రామంలో నీరు నిలువ లేకుండా చేసిండ్రు. ఎమ్మెల్యే ఇచ్చిన నిధులను సర్పంచ్ సద్వినియోగం చేస్తుంది. అంతేకాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిండ్రు. గ్రామంలో వీధి లైట్లు కూడా ఏర్పాటు చేసి చీకటిని దూరం చేసిండ్రు.

\- ముద్దాల అభిషేక్, గ్రామస్తుడు

# రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- విద్యార్థి లోకాన్ని విమర్శిస్తే సహించేది లేదు
- బీఆర్ఎస్ నేత దరువు ఎల్లన్న


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత దరువు ఎల్లన్న

సిరిసిల్ల టౌన్, నవంబర్ 5: ఓయూ విద్యార్థులను కించపరిచినట్లు మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నేత దరువు ఎల్లన్న డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధన కోసం ఉస్మానియా విద్యార్థులు చేసిన పోరాటం వెలకట్టలేనిదన్నారు. ఓయూ విద్యార్థులు లేకపోతే ఇయ్యాల టీపీసీసీ పదవి నీకు ఎక్కడిదని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఓయూ విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాటం చేసిన సమయంలో సమైక్యవాదిగా ఉన్న నిన్ను ప్రజలు తరిమికొట్టిన ఘటనలు గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ , బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేట, వేములవాడలో జరిగే యువ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. అత్యధిక సంఖ్యలో యువకులు హాజరుకావాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేస్తుందని చెప్పారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు జక్కుల నాగరాజు, మెంగని మనోహర్, శివ ఉన్నారు

# ఆత్మీయ సభను సక్సెస్ చేయాలి

చందుర్తి, నవంబర్ 5: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న యువ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యువజన విభాగం మండల అధ్యక్షుడు భూక్యా గబ్బర్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా నిర్వహించనున్న యువ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మంత్రి కేటీఆర్ హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని యువత పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి కేటీఆర్ కు ఘన స్వాగతం పిలుపునిచ్చారు. ఇక్కడ సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సతీశ్, కార్యవర్గ సభ్యులు నరేశ్, రాజు, మోహన్, లక్ష్మణ్, భాస్కర్, రాకేశ్ ఉన్నారు